

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 29 సెప్టెంబర్ 2025 5 పేజీలు




# నేడు సద్దుల బతుకమ్మ పండుగ

## - మహిళల పూల జాతర ముగింపు

## - సర్వాంగ సుందరంగా గ్రామాలు, పట్టణాలు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

ప్రతి ఏడాది తెలంగాణలో ఆశ్వయుజ శుద్ధ అమావాస్య నుండి మహాలయ అమావాస్య నుండి మొదలైన బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజులపాటు కొనసాగిన సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈనెల 21న ఎంగిలిపూల బతుకమ్మ మహిళల పూల పండగ 29న సోమవారం సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, జీవన విధానంతో ముడిపడిన బతుకమ్మ పండుగ సంబరాలు ధనిక, పేద అనే భేదం లేకుండా ప్రజలు ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ ప్రత్యేకతలపై అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.



2లో



# మంజీర వరద నీటితో మునిగిన పంటలను పరిశీలించిన ఆర్డీవో

**సూర్య,నాగిరెడ్డిపేట్**

ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో సింగూరు ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో సింగూరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల(మిగతా 2లో)








# నిజాంసాగర్ 21 గేట్ల ద్వారా నీటి విడుదల

## - ప్రాజెక్టుపై పర్యాటకుల సందడి

**సూర్య నిజాంసాగర్**

– నిజాంసాగర్ ప్రాజెక్టు 21 వరద గేట్ల ద్వారా ఒక లక్ష 51 వేల 144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ అక్షయ్ తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ భాగంలో నుండి ఒక లక్ష 30 వేల 144 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతుందన్నారు. నిజాం సాగర్ ప్రధాన కాలువ ద్వారా 900 క్యూసెక్కుల నీటిని విడుదల కొనసాగుతుందన్నారు. ఆదివారం సాయంత్రానికి నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం1405 అడుగులకు గాను 1401.40 అడుగుల నీరు నిల్వ ఉందని, టిఎంసిలలో 17.80కు గాను 12.95 టిఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నలు మూలల నుండి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ప్రాజెక్టుపై పర్యాటకుల సందడి నెలకొంది.






# నేడు సద్దుల బతుకమ్మ పండుగ

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

వర్షాకాలం చివరి రోజులు శీతాకాలం మొదటి రోజుల్లో వచ్చే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల కళ లకు సాంస్కృతిక వారసత్వానికి అద్దం పడుతుంది. బతుకమ్మ పండగ రోజుల్లో పాడుకునే పాటల్లో ప్రాచీన చరిత్ర, మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలపై పాటలు ఉంటాయి. సమస్య వస్తే దానిని ఐక్యంగా ఎలా సాధించుకోవాలో పాటల్లో తెలియచేస్తారు. బతకమ్మ పండగ ప్రతి ఇంట్లో ఒక పండగ వాతావరణాన్ని కల్పిస్తుంది. ప్రతి కుటుంబం ఉన్నంతలో తమ పిల్లలకు కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు కొనడమే కాకుండా బంధుమిత్రుల తో సంతోషంగా గడుపుతారు.

**- సద్దుల బతుకమ్మ ప్రత్యేకత**

బతుకమ్మ పండుగ లో సద్దుల బతుకమ్మకు ఒక ప్రత్యేకత ఉంటుంది. ప్రతిరోజు బతకమ్మను పేర్చినట్లుగా కాకుండా ప్రతి కుటుంబం సద్దుల బతుకమ్మ రోజు పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎవరి బతకమ్మ పెద్దగా ఉంటే వారికి బహుమతులు ఇవ్వడం ఆనవాయితీ. అందుకోసం మహిళలు కుటుంబ సభ్యులు అంతా కలిసి గునుగు తంగేడు పువ్వు, చామంతి, బంతి, పట్టుకుచ్చులు, నందివర్ధనం గులాబీ పూలు తామర పువ్వులను కలిపి పేర్చుతారు. పెద్ద బతుకమ్మ తో పాటు ఇంట్లో ఎందరో ఆడపిల్లలు ఉంటే అన్ని చిన్న బతుకమ్మలు కూడా పేర్చడం ఆనవాయితీ.

**- సద్దులు ప్రత్యేకం**

సద్దుల బతుకమ్మ రోజు 9 రకాల సద్దులను తయారు చేయడం వల్లనే సద్దుల బతుకమ్మగా పేరు వచ్చింది. సత్తిపిండి నువ్వుల పిండి పల్లీల పిండి బియ్యం పిండి పెసర పిండి మినప పిండి కొబ్బరి పులిహోర దద్దోజనం తో పాటు సీతా ఫలం లను నైవేద్యంగా పెట్టి గౌరమ్మకు పూజి స్తారు. వీటిని బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి తీసుకొని వెళ్లి బతుకమ్మ నిమజ్జనం తర్వాత ఇచ్చుకో వాయనం పుచ్చుకో వాయనం అంటూ తాము తెచ్చిన సభ్యులను ఇతరులకు పంచుకో వడం అలవాటు.కాగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు కొన్ని ప్రాంతాల్లో వేరువేరు రోజుల్లో జరుపుకుంటారు. ఏది ఏమైనా సద్దుల బతుకమ్మ పండుగ మహిళల సంతోషాల పండుగగా చెప్పవచ్చు.

## దుర్గామాత అమ్మవారి దర్శించుకున్న ఎల్లారెడ్డి ఆర్డీవో

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని కిచ్చన్నపేట లో దుర్గామాత అమ్మవారి మండ పంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 7వ రోజు మహాచండీ దేవి"రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, దర్శించుకున్నారు,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిటీ కిష్టయ్య, నర్సా గౌడ్, తదితరులు ఉన్నారు.

## త్రిలింగ రామేశ్వర దేవాలయంలో కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజలు చేసిన ఆర్డీవో

**సూర్య,నాగిరెడ్డిపేట్**



మండలంలోని తాండూర్ గ్రామ శివారు పరిధిలోని మంజీరా నది ఒడ్డున వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం, మహి మాన్విత శివలింగం గల త్రిలింగ రామేశ్వర దేవాల యాన్ని ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఆర్డీవో పార్థసిం హారెడ్డి కుటుంబ సమేతంగా లింగాష్టక పారాయణం కార్యక్రమంలో పాల్గొ న్నారు.ఆలయ కమిటీసభ్యులు ఆర్డీవో పార్థసింహారెడ్డికి ఆలయ చరిత్రను వివరించి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ స్థితిగతులు గురించి ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మంజీరా నది ఒడ్డున వెలసిన ఈ మహిమాన్విత పుణ్యక్షేత్రం కుటుంబ సమేతంగా సందర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు, సభ్యులు దివిటీ కిష్టయ్య, సంజీవులు,మునేపల్లి సంగయ్య,వేముల సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంజీర వరద నీటితో మునిగిన పంటలను పరిశీలించిన ఆర్డీవో

*(మొదటి పేజి తరువాయి)*

చేయగా మంజీరా నది ఉధృతంగా ప్రవహించడంతో నిజంసాగర్ బ్యాక్ వాటర్ పోటెత్తడంతో నాగిరెడ్డిపేట్ మండల పరిధిలోని సుమారు 5 వేల ఎకరాలకు పైగా వరి పంటలు ముంపుకు గురయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆదివారం ముంపు ప్రాంతాల పంటలను పరిశీలించారు. మండలంలోని తాండూరు,వెంకంపల్లి గ్రామాలలో ముంపుకు గురైన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి నష్టపోయిన పంట వివరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్,నాయకులు సంగయ్య, సంజీవులు,వేముల సంగయ్య, సుభకర్ రెడ్డి,సురేందర్,పీర్ రెడ్డి,దివిటి కిష్టయ్య, కుమార్,వెంకటరామిరెడ్డి, జైపాల్ రెడ్డి,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని దేవునిపల్లి బస్టాండు వద్ద ఉన్నటువంటి భారతావని ముద్దుబిడ్డ , దేశ భక్తుడు భగత్ సింగ్ జయంతిని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,దేవునిపల్లి వాసులు నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భగత్ సింగ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్దిఉత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శ్రీ దత్త బస్తీ కామారెడ్డి నగరం విజయదశమి పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించింది , కామారెడ్డి బృందావన్ గార్డెన్ లో ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కామారెడ్డి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దత్తబస్తీ శాఖ వారు ఆత్మీయ హిందూ బంధువులందరికీ పరమ పూజనీయ డాక్టర్ కేశవరావు బలి రామ్ రెడ్డి వార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో విజయద శమి పర్వదినాన స్థాపించారు ,2025 విజయదశమికి సంపూర్ణంగా 100 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ దసరా శుభదినాన శతా బ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి శ్రీ వై ఎల్లయ్య మండల విద్యాధికారి కామారెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో మనం ముందుండాలి ఎప్పుడూ వెనకడుగు వేయద్దని ఉద్బోధించారు,అదేవిధంగా ఈ కార్యక్రమంలో శ్రీ ఆయాచితులా లక్ష్మణరావు గారు మరియు బస్తీ ప్రముఖ శ్రీకాంత్ ,కొత్తోల శివరాజు నగర కార్యనిర్వాకులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొని శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేశారు.



## వైశ్య భవన్‌లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు..!

**- మహా చండి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు..!**

**- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వ్యాపారవేత్తలు న్యాయవాదులు నాయకులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వైశ్య భవన్ లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహా చండి దేవి రూపంలో దర్శనం ఇచ్చి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆల య ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. వేద బ్రాహ్మణులైన రాజ శ్వర శర్మ, ఆధ్వర్యంలో కుంకువ ార్చన, అమ్మవారి పారాయణం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య వ్యాపారవేత్తలు ముత్యపు సుదర్శన్ గుప్తా, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా తో పాటు పుండరీ వెంకన్న గుప్తా, కాపర్తి శ్రీధర్ గుప్తా, ఉప్పల సంతోష్ గుప్తా, కుకునారపు రాజులు గుప్తా, నంగునూరి శ్రీనివాస్ గుప్తా, పలువురు ఆర్యవైశ్య వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, నామ శ్రీనివాస్, గోపాల్ రావు, సతీష్, నామ శ్రీకాంత్ డాక్టర్లు, మారుతీ రావు, నాగిరెడ్డి పెట్ మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి , ఆత్మకూర్ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షులు జర్నలిస్టు రాజేంద్రనాథ్,ఈ మహోత్సవానికి హాజరై అమ్మవారి ఆశిస్సూలు పొందారు. మహిళలు పెద్ద ఎత్తున కుంకు మార్చనలో పాల్గొని అమ్మవారి పాదసేవలో తరించి సంప్రదాయ పద్ధతిలో ఘనంగా కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. భక్తులతో కిటకిట లాడిన వైశ్య భవన్లోని కన్యకాపరమేశ్వరాలయంలోని ప్రాంగణం భక్తి తరంగాలతో మారుమ్రోగింది. ఉత్సవాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

## హిందువుల ఐక్యతకు పంచ పరివార్తన్.

**- నగర ప్రాముక్ బాలాజీ.**

**సూర్య మోపాల్**



హిందువుల ఐక్యతకు పంచ పరివార్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని నగర శరీరక్ ప్రముక్ బాలాజీ అన్నారు.ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవలలో భాగంగా నిజామాబాద్ ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మహాలక్ష్మి మందిరంలో విజయ దశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమ ంలోప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసగించారు.1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా వస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశ భక్తి పూరిత హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో ఆర్ ఎస్ ఎస్, పనిచేస్తుందని చెప్పారు. హిందుత్వ జీవన విధానం విశ్వ శాంతికి ఆధారం. ప్రపంచలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరి వర్తనం కోసం పాటుపడాలని సూసించారు. సామజిక సమం సత. కుటుంబజీవన విలువలు స్వ అందారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని సూశించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతబ్దిలోభాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణకార్యక్రమం చేపట్టబోతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతితిగా పాల్గొన్న విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బాలరాజు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ దేశ అఖండతకు వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరు స్వాగతి%శీ%చాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవ కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ప్రజలకు చేరువ చేసిందని అన్నారు. కార్యక్రమంలో, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ విజయ్ కుమార్, తల్లి కొరబోహిన బాలమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంతో ఉండాలని సూచించారు.

## వచ్చే నెల 3న ఘనంగా అమ్మవారి శోభాయాత్ర..!

**- దేవీ నవరాత్రి మండపాల నిర్వాహకులు..!**

**సూర్య ఎల్లారెడ్డి**

దుర్గమాత నవరాత్రుల సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అమ్మవారి మండపాల స్వాములు ఆదివారం స్థానిక ముత్యాల పోచమ్మ ఆలయంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో మండపాల నిర్వాహకులు, పిన్నూరి రమేష్ , పేలాల (కొండం గారి) రాములు మాట్లాడారు, వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి పురోహితులు చెప్పినట్లు అమ్మవారి శోభాయాత్ర వచ్చే నెల 3-10-25న శుక్రవారం దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర ను నిర్వహిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు శనివారం ఉదయం లోపు నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని అన్ని మండపాల నిర్వాహకులకు తెలియజేస్తామని తెలిపారు అమ్మవారి శోభాయాత్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ సమావేశంలో ప్యాలాల (కొండం గారి) రాములు, పిన్నూరి రమేష్ శంభు తులసీదాస్ , శివప్రసాద్, సోమయాజుల సాయి, ఓలపు సాయి ,భరత్, భాను ప్రసాద్, ఫణింద్ర ప్రసాద్ ,కుక్కల ప్రశాంత్ తదితర యువకులు పాల్గొన్నారు



# నూతన పద్ధతిలో నిత్యవసర సరుకుల అమ్మకం

**- ఎన్సీ ప్రాఫిట్ స్టోర్స్ సంస్థ ఎండి కాసాగోని రాజు వెల్లడి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అందరికీ అందుబాటులో ధరలలో నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించడమే లక్ష్యంగా ఎన్సి ప్రాఫిట్స్ స్టోర్ పనిచేస్తుందని అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన వినియోగదారుల సమావేశంలో ఎన్ సీ ప్రాఫిట్స్ స్టోర్స్ చైర్మన్ అడపా వీర కృష్ణ తేజ ఆదేశాల మేరకే సంస్థ ఎండి కాసగొని రాజు సీఈవో డాక్టర్ పాష పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వినియోగదారుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సరసమైన ధరలకు నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో పేద ప్రజలకు సరసమైన ధరలకు అందించాలని ఉద్దేశంతో తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు పంపిణీకి కొత్త పద్ధతుల్లో కామారెడ్డిలో త్వరలో స్టోర్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. వచ్చే కంపెనీ లాభాలలో రాయితీ ల తో కూడిన వాటాదనం చెల్లించాలనే ఉద్దేశంతో ఈ కంపెనీని ఏర్పాటు




చేసినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా సంస్థ లక్ష్యమని మారుమూల గ్రామాల నుంచి మహానగరాల వరకు ఎన్సీ ప్రాఫిట్ స్టోర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. మొట్ట మొదటిసారిగా హైదరాబాద్ తర్వాత కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండో పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కంపెనీ ఎండి కాసాగోని రాజు తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ పాషా మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో అతి ముఖ్యమైన ఆరోగ్యము ఆదాయము అని వారు తెలిపారు. ఆరోగ్యంతో పాటు ఆదాయం సమకూర్చే లక్ష్యంతోనే ఎన్సీ ప్రాఫిట్ స్టోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. వ్యాపారంలో వచ్చే లాభాలను వాటాదారుల కింద వినియోగదారులకు అందించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు. సంస్థ ముఖ్య ఉద్దేశం లాభాలు ఆర్జించడమే ధ్యేయం కాకుండా ప్రజలకు మేలు చేయడం కొరకే ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మంది వినియోగదారులు ఎన్సీ ప్రాఫిట్ స్టోర్ డైరెక్టర్ కామారెడ్డి ప్రాంతానికి చెందిన అంగడి బాబా( ఆరీఫ్ బాబా ) తో పాటు ప్రముఖ డాక్టర్ పుట్ట మల్లికార్జున్ ఎన్సి ప్రాఫిట్ స్టోర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ల డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం

**- ఎస్సై సందీప్**

**సూర్య,భీమ్‌గల్**



మోటార్ వాహన చట్టం ప్రకారం మైనర్ల డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరమని ఎస్సై కే.సందీప్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సర్వసమాజ్ కమిటీ లో మైనర్ డ్రైవింగ్, రొడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపటం ద్వారా రొడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మైనర్ వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే అట్టి కేసులో తల్లి, తండ్రులకు జరిమానా విధించడం తో పాటు వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేసే అవకాశం ఉందన్నారు. పోలీసులు మైనర్ డ్రైవింగ్ కేసులపై ప్రత్యేక నిఘా పెట్టి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.మైనర్ల కు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి కనీసం 18 ఇయర్స్ నిండాలని అన్నారు. మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరుగకుండా ఉండేం దుకు అవగాహన పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కల్పించడం జరుగుతు ందని ఎస్సై తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ కు తల్లి, తండ్రులు సహకరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి, బర్ల మోహన్, కాపు కుమ్మరి హరీష్ పాల్గొన్నారు.

## కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు

**సూర్య మాక్లూర్**



ప్రపంచ రేబిస్ దినోత్సవన్ని పురస్కరి ంచుకొని మండల కేంద్రంలో గల ప్రాథమిక పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఉమామ సహేర్ పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కుక్కలు అరిచి నప్పుడు వెనక్కి తిరిగి పరిగెత్తకుండా నెమ్మదిగా చూసుకొని నడవాలని అన్నారు.ఒకవేళ కుక్క కరిస్తే వెంటనే ధారగా పడే నోటి క్రింద సబ్బుతో 10 నిమిషాల పాటు గట్టిగా ఒత్తి కడ గాలి,వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్ళి వైద్యుణ్ణి సంప్రదించి తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్,ప్రసాద్,పశు వైద్య సిబ్బంది వినీత,కళ్యాణి,అహ్మద్ పాషా,శ్యామల,లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ శోభాయాత్ర

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని దుర్గాదేవి ఉత్సవ విగ్రహంతో శోభయాత్ర నిర్వహించారు. ప్రత్యేక ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లుగా స్వాములు తెలిపారు. ఆదివారం రోజున రామాలయం నుండి జంబి హనుమాన్ వరకు భక్తులు శోభాయాత్ర నిర్వహించి మంగళ హారతులు సన్నాయి సప్పుల మధ్య ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి దీక్ష స్వీకరించిన స్వాములు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాలు పాల్గొన్న మాజీ సర్పంచ్ నిట్టు వెంకటరావు దంపతులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని స్థానిక దేవుని పల్లిలో శ్రీ హరి హర సిండికేట్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్ర మాలకు ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ నిట్టు వెంకటరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో హరిహర సిండికేట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడూ ఉత్సవాలను ఘన ంగా నిర్వహిస్తారని ఈసారి కూడా ఘనంగా నిర్వహిస్తున్నారని హరిహర సిండికేట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.దేవునిపల్లి లో మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు నిట్టు వెంకట్రావు వినోద బాయి దంపతు లు దుర్గామాత అమ్మ వారిని దర్శించుకొని భక్తి శ్రద్ధల తో పూజలు నిర్వహి ంచి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పాడి పంటలను రైతు లను అమ్మవారు కాపాడాలని వేడుకున్నారు అనంతరం మండప నిర్వాహ కులు శాలువాతో సన్మానించి బహుమతి తో సత్కరించారు. ఈ ప్రత్యేక పూజలు సిండికేట్ సభ్యులు దుర్గామాత అర్చకులు గల్లీ వాసులు పాల్గొన్నారు.

## 50 లక్షల ఎంపీ నిధులు మంజూరు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గానికి 50 లక్షల రూపాయల ఎంపీ నిధులు మంజూరు అయ్యాయని జుక్కల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకోటి జయ ప్రదీప్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ నిధులనుండి జుక్కల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు 50 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి అని తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ బస్టాండ్ కొరకు ఐదు లక్షల రూపాయలు, మాగి బస్టాండ్ దగ్గర హైమాస్ లైట్ లు పెట్టుటకు మూడు లక్షలు, వడ్డేపల్లి పాపేశ్వర ఆలయం వద్ద హైమాస్ లైట్ల కొరకు రెండు లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. మహమ్మద్ నగర్ మండలములోని నర్వ గ్రామంలో గంగపుత్ర సంఘం కమిటీ హాల్ కొరకు ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రెండు మండలాలు తరపున ఆయా గ్రామాల ప్రజలు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు నిజాంసాగర్ మండల మాజీ జెడ్పిటిసి చీకోటి నాగలక్ష్మి జయ ప్రదీప్ నాయకులు, గౌస్, నిహాల్ కరణం శీను, శేఖర్, భూమా గౌడ్, వెంకా గౌడ్ లు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ నాగ రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మండల కేంద్రానికి చెందిన సిద్ధిరామేశ్వర ఆటో యూనియన్ సభ్యులు ఆదివారం నాగరాజు కుటుంబ సభ్యులకు తమ వంతుగా 21 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రతినిధి కుండీల బద్రి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం జాన్కంపేట గ్రామంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ప్రధాన కార్యదర్శి పెద్దోళ్ల నాగేష్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ త్యాగం మరువలేనిదని ఆయన అనుసరణీయమే యువకులంతా నడుచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనాథ్ ను సన్మానించిన మాజీ ఎంపీపీ నక్క గంగాధర్,మాజీ సర్పంచ్ దేవేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు రాజేంద్రనాథ్ జాతీయ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం రాజేంద్రనాథ్ ను మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్ , ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు సోమయాజుల రాజ్ కుమార్ లు కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాజేంద్రనాథ్ అంచలంచెలుగా ఎదుగుతూ నేడు జాతీయ స్థాయిలో ఎన్నికైనందుకు గర్వపడుతున్నామని మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ , మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్ లు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేలాల (కొండం గారి) రాములు, తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గ భవాని యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గత పది సంవత్సరాల నుండి అమ్మవారికి పట్టు చీరలను బహుకారిస్తున్న బిక్కనూర్ పట్టణంలోని లక్ష్మీ సీడ్స్ యజమాని నాగన్నగారి శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులను యూత్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## బతుకమ్మ ఉత్సవాలలో అలరించిన చైతన్య విద్యానికేతన్ విద్యార్థినిలు

**సూర్య- బిక్కనూర్**



బతుకమ్మ సంబరాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక చైతన్య విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా అట్లా బతుకమ్మ ఉత్సవాలను పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి తెలంగాణ సాంప్రదాయ పాటలను పాడుతూ చేసిన నృత్యాలు పట్టణవాసులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్, ప్రిన్సిపల్ అశోక్ యాదవ్ లు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర సాంప్రదాయాలను, సంస్కృతిని వివరించేలా పాఠశాల విద్యార్థినీలు అట్లా బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల ఎక్స్ రోడ్డు వద్ద రాత్రి 12:30 గంట సమయంలో జాతీయ రహదారి 63 వ నంబర్ పై లక్కోరా నుండి మోర్తాడ్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మోర్తాడ్ గ్రామానికి చెందిన అలకుంట దినేష్ 26 సంవత్సరాలు అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. కార్తీక్ , రాజ్ కుమార్ అనే ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. గాయపడిన వారిద్దరూ నిజామా బాద్ ప్రభుత్వాసుపత్రి లో చికిత్స పొందుతున్నారని అన్నారు.

# అంచలంచెలుగా ఎదుగుతూ అనంత స్థాయికి

## - పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఎన్నారై -ఫలు సేవా, ఆర్థిక కార్యక్రమాలలో ముందంజ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఎన్నారై బల్ల ఆంజనేయులు (అనిల్) తనకంటు ఒక ప్రత్యేకథను చాటుకుంటున్నారు. గత కొంత కాలంగా మండల కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఆపద సమయంలో తాను అండగా ఉన్నానంటూ భరోసా కల్పిస్తూ మరియు మండలంలోని వివిధ గ్రామాలలో గల పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం ఫలు సేవా కార్యక్రమాలు చేస్తూ మందుకు సాగుతున్నారు. 50సంవత్సరాలు పూర్తి చేసుకోని 51లోకి అడుగుపెడుతున్న బల్ల అంజనేయులు ఒకప్పుడు అటో కార్మికుడిగా ప్రయాణికులను గమ్యస్థా నానికి చేరవేసిన ఆయన నేడు ఫలు సహాయ సహకారాలు అందిస్తూ మందుకు సాగుతున్నారు. చేసే పనిలో అత్మవిశ్వాసం చేతల్లో ఆదుకునే తత్వం అలుపెరగని శ్రామికుడిగా ఫలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అనారోగ్యానికి గురైన అభాగ్యులకు, వివిద పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్లు, దుబాయి, మస్కట్ ఇతర దేశాలలో ఉన్నటువంటి వారికి ఆపద సమయంలో సహాయ సహకారాలు అంది స్తూ, పరిస్థితులు అనుకూలించక బయట దేశంలో మృతి చెందిన వారిని స్వదేశానికి తీసుకు రావడంతో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం మరియు ఫలు స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం చేస్తూ వృద్ధులకు వితంతువులకు, రంజాన్ మాసంలో ముస్లింలకు, అయ్యప్ప పడిపూజా కార్యక్ర మాలకు, గ్రామాలలో జరిగే ఊర పండగలకు అండగా ఉండి తాను సంపదించే దాంట్లో కొంత మెర సహాయం చేయాలనే తపనతో తన కుమారుడు సాయితేజ అద్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా బల్ల సాయితేజ కూడా తనవంతు సహాయంగా ఆర్థిక



సహాయం అందిస్తూ ప్రజల అభిమానం చాటుకుం టున్నారు. ఇటీవల ఒమన్ రాజ్యం భారత రాయబారి శ్రీ గోదావరి వెంకట శ్రీనివాసరావును మస్కట్ లో బల్ల ఆంజనేయులు అనిల్ కుటుంబం మర్యాదపూర్వకంగా కలిశారు. భారత్ కు సంబంధించినటువంటి ఏదైనా సమస్యలు వీసాలలో మోసం, ప్రమాదవ శాత్తు ఏదైనా జరగరాని ప్రమాదం, తదితర సమస్యలు రాయబార కార్యాల యంలో తాను అందుబాటులో ఉంటానని భారత రాయబారిగా తాను ఏ సమస్యనైనా సత్వరమే స్పందించి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని బల్ల కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. దీంతో తాను సంపాదించిన దాంట్లో కొంతమేర సహాయం చేయాలన్న నినాదానికి కట్టుబడి ముందుకు సాగుతున్నారు బల ఆంజనేయులు.

## క్రెడా ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం

**సూర్య కామారెడ్డి టౌన్**



నవరాత్రులలో భాగంగా కామారెడ్డి పట్టణంలో ప్రముఖంగా దినదినాభివృద్ధి చెందుతున్న మైసమ్మ దీవెనలతో క్రెడా కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసా దం (అన్నదాన) కార్యక్రమం ఆదివారం రోజున ఘనంగా జరిపారు , ఈ కార్యక్రమం అమ్మదయతో అందరికీ చల్లని దీవెనలు మంచి ఆయురారోగ్యాలు వ్యాపార వృద్ధి కలగాలని అమ్మకు ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని అధ్యక్షు లు నర్సాగౌడ్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దేవదాస్ మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, గంజి సతీష్, మాజీ ఉపాధ్యక్షులు దేవసేన పటేల్ , క్యాషియర్ రాజలింగం, రాజ్ కుమార్, రాధా కిషన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సంజీవ్, సంజీవరెడ్డి, గంజి శ్రీనివాస్, లింగారెడ్డి, లక్ష్మీనారాయణ, మహేందర్, నాయుడు , ఎల్లేష్ యాదవ్, రామా గౌడ్, దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన "రేణుకామాత"

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ లో గల రేణుక మాత ఆలయంలో ఏడవ రోజు లక్ష్మీదేవి గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రేణుకా దేవి. భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ అర్చన లో పాల్గొన్నారు కుంకుమ అర్చన అనంతరము రేణుక మాత టెంపుల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు అదేవిధంగా ఆలయంలో గౌడ సోదరీమణులు బతుకమ్మ ఆడుతూ అమ్మ వారి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గోపి గౌడ్. ఉపాధ్యక్షుడు రెడ్డిపేట వెంకట్ గౌడ్. జనరల్ సెక్రెటరీ అబ్బ గోని రమేష్ గౌడ్. సెక్రెటరీ తులసి రామ్ గౌడ్ . కోశాధికారి బొంపల్లి ప్రవీణ్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు. రవి గౌడ్, సాయి చరణ్ గౌడ్. బొంపల్లి మహేష్ గౌడ్. కళాలి ప్రవీణ్ గౌడ్ . పెరుమండ్ల అనిల్ గౌడ్. మోతే చింటూ. రెడ్డి పేట రామచందర్ గౌడ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కిచ్చన్నపేట లో దుర్గామాత సన్నిధిలో చండీ హెూమం

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



నాగిరెడ్డిపేట్ మండలంలోని కిచ్చన్నపేట లో దుర్గామాత అమ్మవారి మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం మహాచండీ హెూమం' ను వేద మంత్రోచ్ఛ రణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహిం చారు. పెద్ద ఎత్తున భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హెూమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు "మహాచండీ దేవి"రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

## లక్ష్మీదేవిగా దుర్గాదేవికి అలంకరణ

**సూర్య రెంజల్**



దేవి శరన్న నవరాత్రులు ప్రారంభమైన నాటినుండి అమ్మవారిని వివిధ రూపా ల్లో కొలుస్తారు. మండల కేంద్రంలో ఏడవ రోజు సందర్భంగా లక్ష్మీదేవి రూపంలో అమ్మవారిని నాలుగున్నర లక్ష రూపాయలతో అలంకరణ చేపట్టారు. అమ్మవారికి ఉదయం- సాయ ంత్రం వేళలో పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మహిళలు,యువతులు కుంకుమార్చన వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమాన్ని నిర్వ హిస్తారు. అమ్మవారికి రూపాయల అలంకరణతో పాటు, వివిధ రకాల నైవేద్యం సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ సభ్యు లు, మాలధారణ స్వాములు, మహిళలు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సెట్టింగ్ తో కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండ లం జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసా గుతున్నాయి. అందులో భాగంగా దీక్ష తీసుకొనీ మాలధారణ చేసిన స్వాములు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆదివారం సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత అయినటువంటి తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఆయన సొంత ఖర్చులతో ప్రత్యేకంగా దుర్గా మాత సెట్టింగ్ ఏర్పాటు చేసి ఈ పండుగను నిర్వహించడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి, నారాయణ రెడ్డి శేఖర్, రాజు, మద్దూరీ బాపురెడ్డి, డాకూరి ప్రవీణ్ కుమార్, శివరాత్రి రామచంద్రం, శివరాత్రి లక్ష్మీనారాయణ, మోకాళ్ళ హనుమంత రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్‌లో అట్ల బతుకమ్మ సంబరాలు

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో అట్ల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, బాలికలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయ గీతాలు పాడుతూ ఆడిపాడారు. బతుకమ్మ చుట్టూ వలయం వేసి సాంప్రదాయ ఆటలతో సందడి చేశారు. సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే ఈ వేడుకలో గ్రామ ప్రజలంతా ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకున్నారు. బతుకమ్మ సంబరాలతో గ్రామం ఉత్సాహంగా మారగా, ఈ కార్యక్రమం చూడముచ్చటగా సాగింది.

## ఆదర్శ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జేపీన్ కూడలి లో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవ స్థాపకులు కైలాస్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదానం యావ త్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నవ దుర్గామా తను ప్రార్థించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు పెన్సిల్వార్ శ్రీకాంత్ సంఘ అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదర్శ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

## ఉరి వేసుకుని మహిళ మృతి

**సూర్య రాజంపేట**



గత కొంతకాలంగా మానసికంగా బాధపడుతూ జీవి తంపై విరక్తి చెంది ఓ మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, స్థానిక హెడ్ కానిస్టేబు ల్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం రాజంపేట మండల కేంద్రానికి చెందిన తొడంగల మల్లేశం మొదటి భార్య తొడంగల సిద్ధవ్వ (49) గత కొంతకాలంగా భర్త చనిపోవడంతో మానసికంగా కృం గిపోతూ జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఇంట్లో దూలానికి చిరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి అన్న దార ముత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టామని వారు తెలిపారు.

## తాళం వేసిన రెండు ఇండ్లలో చోరీ

**సూర్య కమ్మర్ పల్లి**



తాళం వేసిన రెండు ఇండ్లలో తాళం పగలగొట్టి బంగారము, వెండి చోరీ చేశారు. ఈ ఘటన మండలం హస కోత్తూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆర్మూర్ నీలా గత రెండు రోజుల నుండి వేరే గ్రామం వెళ్లిన విషయాన్ని గమనించిన దొం గలు తులం బంగారం చోరికి పాల్పడ్డారు. పక్కనే ఉన్న చీటిమేలా బాలాయ్య వాళ్ళ ఇంటికి కూడా తాళం వేసి ఉండగా వాళ్ళ ఇంట్లో 15 తులాల వెండి 3 విలువైన గడియరాలు దొంగిలించారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రం నుంచి వచ్చిన క్లూస్‌టీం వేలిముద్రలను సేకరించింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వెలగనూర్ గ్రామంలో దుర్గామాత విగ్రహం వద్ద నిజాం సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత విగ్రహం వద్ద కుంకుమార్చన, యజ్ఞం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ప్రత్యేకంగా హాజరై, గ్రామ ప్రజలతో కలిసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో అచ్చంపేట్ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవ సమాజ ఏర్పాటుకు ఆర్ఎస్ఎస్ కృషి

**- విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లక్ష్మణరావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ పరిధిలోని బృందావన్ గార్డెన్స్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దత్త బస్తి ఆధ్వర్యంలో ఆదివారం రోజున విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన వక్త విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు, ముఖ్య అతిథులు మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య, ఆర్ఎస్ఎస్ జిల్లా సహా సంఘచాలక్ కొమిరెడ్డి స్వామి పాల్గొని మొదటగా ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య మాట్లాడుతూ.. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ సమాజ నిర్మాణంలో ఎంతో కృషి చేస్తుందని, ఆపద సమయాల్లో ఎటువంటి ఫలితం ఆశించకుండా స్వార్థపూరిత లక్షణాలు లేకుండా స్వయంసేవకులు తోడ్పాటు అందిస్తారని అన్నారు. ముఖ్య వక్తగా హాజరైన విద్యా భారతి




దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు మాట్లాడుతూ.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్నందున ప్రతి బస్తీలో గ్రామ గ్రామాన విజయదశమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల్లో సమాజంలో పంచ పరివర్తన తీసుకురావడం కోసమే లక్ష్యంగా చేసుకొని ముందుకు కదులుతున్నట్లు తెలిపారు. కుటుంబ ప్రబోధన్ ద్వారా ప్రతి కుటుంబాన్ని సంరక్షించుకోవడం కోసం పూర్వపు పద్ధతులను పాటించేలా అవగాహన కల్పిస్తున్నట్లు, సమాజంలో అంటరానితనాన్ని నివారించడానికి మరింత కృషి చేయనున్నట్లు, స్వభోద్ ఆధారంగా స్వభాష, సంస్కృతి, సాంప్రదాయాలను స్వదేశీ విధానంలో ఆచరించ చేయడానికి, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించడం లో సంఘటితం కావడం, ఆర్టికల్ 51 ఏ ప్రకారం పౌర విధులను పాటించేందుకు నాగరికత బోధ ద్వారా వ్యక్తి వ్యక్తిలో నిర్మాణమే హర్ ఘర్ సంఘ్, ఘర్ ఘర్ స్వయం సేవక్ ప్రతి ఇంటింటికి వెళ్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ బలిరాం హెడ్గె వార్ జీ, మాధవ సదాశివ గోల్వాల్కర్ గురూజీ లు చూపిన బాటను ఇప్పటికీ కొనసాగిస్తూ దేశ పునర్నిర్మాణంలో మమేకం అవుతున్నట్లు చెప్పారు. దేవి నవరాత్రుల్లో నియమ నిష్ఠలతో ఎలాగైతే ఉంటామో,అదే విధంగా సంఘ్ సైతం పూర్వం నుండి అవలంభిస్తోందని వ్యక్తి కేంద్రీకృతంగా కాకుండా సంస్థ కేంద్రీకృతంగా RSS పనిచేస్తుందన్నారు. సుమారు 250 మంది స్వయం సేవక్ లు గణవేషలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## కటిక పేదరికం నుండి ఉన్నత శిఖరాలకు

**- కష్టపడితే ఏదైనా సాధ్యమే అని నిరూపించింది పేదింటి బిడ్డ మహేశ్వరి**

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన మోదుంపల్లి మహేశ్వరి రాష్ట్రస్థాయిలో 474వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. కాగా ఆదివారం మొదుంపల్లి మహేశ్వరి మానకొండూరుకు రాగా బంధువులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ ఊరేగింపుగా ఆమె ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు మానకొండూరులోని అంబేద్కర్ విగ్రహంతో పాటు బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు ఆమె పూలమాలవేసి నివాళులర్పించారు. నిన్నమొన్నటి వరకు కటిక పేదరికం అనుభవించిన ఆమె ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో అద్భుత విజయం సాధించిది.5 సంవత్సరాల క్రితం తండ్రి లక్ష్మణ్ కాలం చేసినప్పటికీ కడు పేదరికంతో అమ్మ పోషణలో కష్టపడి చదివారు.ఆమె పట్టుదల, నిరంతర కృషి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. చదువుతో ఏదైనా సాధించవచ్చని మహేశ్వరి నిరూపించింది. ఒకటవ తరగతి నుండి నాలుగు వరకు రేకొండలో నాలుగు నుండి ఏడవ తరగతి వరకు మానకొండూరు వేద పాఠశాలలో 8 నుండి 10వ తరగతి వరకు కరీంనగర్ లోని సాగర్ మెమోరియల్ హై స్కూల్, ఇంటర్ హెూలియా జూనియర్ కాలేజ్ కరీంనగర్లో, కరీంనగర్ డిగ్రీ కాలేజీ ఉమెన్స్ లో డిగ్రీ పూర్తి చేశారు.ఎమ్మెస్సీ ఫిజిక్స్ యూనివర్సిటీ పీజీ కాలేజీ గోదావరిఖనిలో చదివి ప్రస్తుతం వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపిక య్యారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ గసికంటి సంపత్,రొడ్డ అంజయ్య,జెర్రీ పోతుల సునీల్,రొడ్డ రఘు,నందగిరి రమేష్,దండాల లక్ష్మణ్,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మహచండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన

**- చైతన్య యూత్ , హిందూ యువ సేన, నవదుర్గ యూత్, అమ్మవారు...!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో చైతన్య యూత్ , హిందూ యువ సేన , పెద్ద మజీద్ వద్ద ఏర్పాటు చేసిన , నవదుర్గ మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో అమ్మవారు ఆదివారం మహచండీ దేవి రూపంలో భక్తులకు భవ్యంగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితుడి ఆధ్వర్యంలోఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అమ్మవారిని వివిధ రకాల రంగురం గుల పుష్పాలతో అలంకరించి, భక్తిపూర్వకంగా పుష్పార్చన, పంచామృతం అభిషేకాలు అమ్మవారికి నిర్వహించి పూజలు జరిపారు. భక్తులు అమ్మవారి దివ్య రూపాన్ని చూసి పులకించిపోయారు, ఈ భక్తిమయ కార్యక్రమం ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో పరిమళించింది, కార్యక్ర మంలో చైతన్య యూత్ ,హిందూ యువ సేన, నవదుర్గ సభ్యులైన ప్యాలాల( కొండం గారి) రాములు,, పిన్నూరి రమేష్ అప్ప, జంగం శంభు లింగం, సంతోష్ కుమార్, చుక్క ప్రసాద్ గౌడ్, పుందరి రాజు సంగమేశ్వర్, పప్పు వెంకట్, రమేష్, ప్రభాకర్, శివప్రసాద్, విద్యాసాగర్, నవీన్, అర్జున్ గౌడ్, సాయి, భాను, అర్జున్, ఫణి, కిరణ్, రాహుల్, సూర్య, కపిల్, తరుణ్, సాయిరాజ్, భాస్కర్, మధు, చందు, సంజయ్, ఈశ్వర్, వినీత్, నాగబాబు, సన్నీ, నిహాళ్ తదితరులతో పాటు పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నకిలీ బంగారంతో ఘరానా మోసం

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**సూర్య,నాగిరెడ్డిపేట**






నకిలీ బంగారంతో ఒక వ్యక్తికీ ఘరానా మోసం చేసిన సంఘటన ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలో వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ఈ సంఘటనకు సంబంధించి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగిరెడ్డిపేటచ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన మొగల్ బాబు గ్రానైట్ కటింగ్ పనులు చేస్తుంటాడని, పనుల నిమిత్తం సంవత్సరం క్రితం తూప్రాన్‌కు వెళ్లి గ్రానైట్ కటింగ్ పనులు చేస్తుండగా అక్కడ యావపూర్ గ్రామానికి చెందిన నర్సింలతో స్నేహం ఏర్పడిందన్నారు.నర్సింలు ఆరు నెలల క్రితం తాను ఇంట్లో గోతులు తీయగా ఒక బంగారు బిస్కెట్ దొరికిందని చెప్పాడని, మోసపూరితమైన మాటలు చెప్పి ఆ బంగారు బిస్కెట్‌ను తక్కువ ధరకు ఇస్తున్నానని చెప్పి 3 లక్షల రూపాయలు తీసుకుని మొగల్ బాబు కు విక్రయించి నట్టు , 223 గ్రాముల నకిలీ బంగారం బిస్కెట్‌ను ఫిర్యాదుదారునికి అందజేసినట్టు తెలిపారు.కొన్ని రోజుల తరువాత ఫిర్యాదుదారుడు ఆ బిస్కెట్‌ను పరీక్షించగా అది ఇత్తడితో తయారు చేసినదని తెలిసిందని. తాను మోసపోయినట్లు గ్రహించి నర్సింలును పలుమార్లు సంప్రదించినట్టు తెలిపారు. దీంతో నర్సింలు 1,40,000 రూపాయలు మొగల్ బాబుకు తిరిగి ఇచ్చినట్టు, మిగిలిన రూ. 1,60,000/- కోసం ఒక చెక్కు ఇచ్చాడని, కానీ ఆ చెక్కు బౌన్స్ అయిందన్నారు.నర్సింలు మిగతా డబ్బులు ఇవ్వక పోవడంతో బాధితుడు మొగల్ బాబు ఆదివారం ఫిర్యాదు చేసినట్టు, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ శివ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ముందు రూ.3 లక్షలతో సిసి రోడ్డు పనులను మాజీ ఎంపిటిసి చిందం మహేష్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ కింద రూ.3.00 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోర్ కొప్పుల నీరజతులసిరామ్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ సర్పంచ్ దేవునూరి శ్రీనివాస్-రజిత, సంఘటిత మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ మట్ట రాజ్ కుమార్, దేవునూరి రాజేష్, శ్రీధర్ వీణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య పోరాటాలకు నిదర్శనమే బీసీలకు 42 రిజర్వేషన్లు

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత ఆదివారం కామారెడ్డి లోని తన కార్యాలయంలో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి జీవో జారీ చేయడం పట్ల జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతల శంకర్ నేత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. బీసీల పోరాట ఫలితంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న సంకల్పం తో రిజర్వేషన్లతో నెరవేరనుందన్నారు. అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం బిసి రిజర్వేషన్లు అమలు కోసం అహర్నిశలు కృషి చేసారన్నారు. లోకసభ ప్రతిపక్షలకు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అమలు చేసేందుకు కృషి చేసిందన్నారు రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పకడ్బం దీగా కులగణన చేపట్టి బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి



రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. బిసి సమాజం కోసం అహర్నిశలు కృషిచేసిన ఆర్ కృష్ణయ్యకు, జాతీయ ఉపాధ్యక్షు డు గుజ్జా సత్యం, కు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, బీసీ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఇంచార్జ్ మంత్రి సీతక్క కు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆయన వెంట జిల్లా బీసీ నాయకులు ఉన్నారు.

## జగిత్యాలలో ఆదివారం అంబేద్కర్ స్మరణం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివా రం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజి జెడ్పిటిసి టిఆర్ఎస్ గొల్లపల్లి మండల అధ్యక్షుడు గోస్కుల జలందర్ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ అనేక వివక్షలకు గురైనా మొక్కవోని సంకల్పంతో విద్య అనే ఆయుధం ద్వారా దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారని కొనియాడారు. ఆరోజుల్లో విదేశాల్లో చదువుకోవడానికి ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడు తున్న నేపథ్యంలో ఆనాటి కాలంలో లండన్ వెళ్లి బారిస్టర్ చదవడం ఆయన పట్టుదలకు సాక్షి గా ఉందన్నారు. కేవలం దళితుల రిజర్వేషన్స్ కాకుండా అందరికి అవకాశాలు కల్పించారు.